# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 54 పేజీలు - 6 శుక్రవారం 17 జనవరి 2025


## మహబూబాబాద్ జిల్లాలో దారుణం.. కోడలిని చంపి ఇంట్లోనే పూడ్చివేత

**తొలి అక్షరం/మహబూబాబాద్ :** మూడు ముళ్ల బంధం ఒక్కటైన ఆ యువతి కోటి ఆశలతో అత్తగారింట అడుగు పెట్టింది. కలకాలం తోడుంటానని మనవాడిన భర్తే ఆమె పాలిట య ముడయ్యాడు. అగ్ని సాక్షిగా చేసిన బాసలు మరిచి తల్లిద ండ్రులతో కలిసి భార్యను కిరాతకంగా హతమార్చారు. ఇంట్లో నే పూడ్చి పెట్టారు. ఈ విషాదకర సంఘటన మహబూ బాద్‌లోని సిగ్నల్ కాలనీలో చోటు చేసుకుంది.హత్య చేసిన అనంతరం ఇంటికి తాళం వేసి భర్తతో పాటు అత్త, మామ, ఆడపడుచు పరార య్యారు. స్థానికుల ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. పాతిపెట్టిన చోట తవ్వగా వివాహిత మృతదేహం బయటపడింది. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన



# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 16:** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటిం చింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేం దుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవు తాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్ల లేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను వివరాలు 2లో

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్


- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి16:** ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపిం చిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగా ణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకా శా లు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రో త్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలు స్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మం త్రులు కొండా సురేఖ, పొన్నం, పొంగులేటి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించ నుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబం ధించిన కోర్సులు, విధా నాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగ పూర్ ఐటీఈతో ఒప్ప ందం చేసుకో నున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూ సీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరిం చేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

# ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు


- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, వివరాలు 2లో

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోలు హతమైనట్లు ప్రకటన



**తొలి అక్షరం/రాయపూర్,జనవరి16:** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 వివరాలు 2లో

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం 'స్కిల్ స్ప్రింట్'



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** విద్యార్థులు, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు 'టీ వర్క్స్', యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'స్కిల్ స్ప్రింట్' పేరిట ప్రత్యేక ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై రూపొందించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. 'తెలంగాణను నైపుణ్య వివరాలు 2లో

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం




## ప్రధానికి కృతజ్ఞతలు చెబితే ఆయనకు ఎందుకు అభ్యంతరం

- ఎంపీ అరవింద్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



**తొలి అక్షరం/ఖమ్మం, జనవరి 16:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణ మంత్రిగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబితే అరవింద్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంపై అరవింద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అరవింద్ దిగజారి మాట్లాడుతారని ఊహించలేదని విమర్శించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మంత్రి తుమ్మల పర్యటించారు. బుధవారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైన పత్తి బస్తాలను పరిశీలించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద ఘటనలో పత్తి బస్తాలు దగ్ధం అవ్వడం దురదృష్టకరమని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు వివరాలు 2లో



## సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 16:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ వివరాలు 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌లో జివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు.ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం 'స్కిల్ స్ప్రింట్'

(మొదటి పేజీ తరువాయి)

మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తాం. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర యువతలో ఉద్యోగ నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 'స్కిల్ స్ప్రింట్'కింద 90 రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ఉంటుంది.'స్కిల్ స్ప్రింట్' కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్, రోబోటిక్స్, మేనేజ్ మెంట్, సేల్స్, బిజినెస్ డెవలప్ మెంట్, మార్కెటింగ్ తదితర రంగాల్లో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. సంబంధిత పరిశ్రమల నిపుణులు మార్గనిర్దేశం (మెంటార్ షిప్) చేస్తారు. టీ - వర్క్స్ లోని అధునాతన సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవచ్చు. సొంతంగా ప్రాజెక్టులను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా అకాడమిక్ క్రెడిట్స్ ఇస్తాం' అని తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు, విద్యార్థులు టీ - వర్క్స్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. Yisu.in వెబ్ సైట్లో కూడా వివరాలు దొరుకుతాయి. ఈ కార్యక్రమంలో టీ-వర్క్స్ సీఈవో తనికెళ్ల జోగిందర్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఇంఛార్జి రిజిస్ట్రార్ ఛమాన్ మెహతా పాల్గొన్నారు.

## ప్రధానికి కృతజ్ఞతలు చెబితే ఆయనకు ఎందుకు అభ్యంతరం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా రూ.100 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. రైతులకు సౌకర్యంగా ఉండేలా వరంగల్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

## సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

## కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

## కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం

### - టిఫిన్ సెంటర్‌లో మంటలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ కాలనీలోభారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున కేపీహెచ్‌బీలోని అర్జున్ థియేటర్ సమీపంలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో హోటల్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. హోటల్ వెలుపల ఆపి ఉంచిన రెండు మోటారు సైకిళ్లు కూడా దగ్ధమైంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే హోటల్ మొత్తం దగ్ధమైపోయింది. మంటలు అంటుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

**● నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం**




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/వరంగల్,జనవరి16:** ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు.వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్టపెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు.రెడ్ల పార్టీలల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడుదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు. రాబోయే ఎన్నికల్లో తాను సీఎం అవుతానని కేఏ పాల్ ప్రకటించుకున్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా వాస్తవ దృష్టితో పనిచేయండి

**● అధికారులకు మంత్రి సీతక్క సూచనలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధనీ చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి...ఆటోలో తరలింపు

**● అన్నీ అనుమానాస్పద అంశాలుగా ప్రచారం**

**● భద్రత కలిగిన సైఫ్ ఇంట్లోకి దుండగుడు ఎలా చొరబడ్డాడు**

**● ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్నలు ఇవే**



**తొలి అక్షరం/ముంబై,జనవరి 16:** సైఫ్ అలీఖాన్‌పై దాడి, ఆస్పత్రిలో చేరిక తదితర అంశాలన్నీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి. బాలీవుడ్ స్టార్ నటుడే కాదు. రాజ కుటుంబానికి చెందిన వాడు. వేలకోట్లకు అధిపతి. ప్రపంచం నలుమూలలా విలాసవంతమైన ఇళ్లు, లెక్కలేనన్ని లగ్జరీ కార్లు అతడి సొంతం. కానీ, గురువారం అర్ధరాత్రి దుండగుడి దాడిలో గాయపడిన సైఫ్‌కు ఆస్పత్రికి వెళ్లేందుకు ఒక్క కారు కూడా సిద్ధంగా లేదు. దీంతో గాయాలతో రక్తమోడుతున్న తండ్రిని కుమారుడు ఇబ్రహీం ఆటోలో తీసుకెళ్లాడని తెలియడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంటి నిండా స్టార్లున్నా అత్యవసర సమయంలో ఒక్క కారూ అందుబాటులో లేకపోవడం అందరినీ విస్మయపరుస్తోంది. ప్రస్తుతం లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్. ఎలాంటి ప్రాణాపాయం లేదని ఇప్పటికే వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.గుర్తుతెలియని తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. అయితే విఐపిలు ఉండే, సెక్యూరిటీ ఉండే ఇంట్లోకి దుండగుడు ఎలా దూరాడన్నది కూడా అనుమానంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు సమయానికి కారు సిద్ధం కాలేదంట. బాంద్రా నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లీలావతి ఆస్పత్రికి చేర్చడం కుటుంబ సభ్యులకి సవాలుగా మారింది. దీంతో, సమయం వృథా చేస్తే ప్రమాదమని గ్రహించిన పెద్ద కుమారుడు ఇబ్రహీం ఆటోలో లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. దాడి తర్వాత గాయపడిన సైఫ్‌ను ఆటోలో తీసుకెళ్లారు అనేందుకు సాక్ష్యంగా ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అందులో ఆటో పక్కన నిలబడి సైఫ్ భార్య, నటి కరీనా కపూర్ ఇంట్లో సిబ్బందితో మాట్లాడుతున్నట్టుగా కనిపించడంతో అందరూ ఇది నిజమని నమ్ముతున్నారు. సైఫ్ అలీఖాన్‌పై ఇంట్లోనే అనూహ్య దాడి జరగడంతో సినీ, రాజకీయ ప్రముఖులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంబైలో సెలబ్రిటీలు నివసించే విలాసవంతమైన ప్రాంతంగా పేరుగాంచిన బాంద్రాలోనే రక్షణ లేకపోతే ఇంకెక్కడ ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. గతేడాది ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని బాంద్రాలోనే కొందరు దారుణంగా కాల్చి చంపారు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పుల ఘటన తర్వాత బుల్లెట్ ప్రూఫ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలు, రాజకీయ నేతలపై వరస దాడులు జరగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# తాత కెసిఆర్‌తో కలిసి హిమాన్షు రావు పొలం పనులు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి16:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కెసిఆర్ వమనడు హిమాన్షు రావు తన తాతతో కలిసి ఎర్రవెల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో పొలం పనులు చేశారు. కెసిఆర్ సూచనలతో హిమాన్షు రావు తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటారు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పారు. ఆ వీడియోను హిమాన్షు రావు ఓ సందేహంతో తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఉత్తముల నుంచి నేర్చుకోవడం అంటూ ట్వీట్ చేశారు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. మన సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు ట్వీట్ చేశారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డు క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరైన నూనవత్ ప్రసాద్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జనవరి 16:** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ 8వ వార్డు సాంక్రియ తండ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ద్వితీయ బహుమతి అందుకున్న ఎస్, కే,టి బాయ్స్ టీం కెప్టెన్ భద్రం, వైస్ కెప్టెన్ గూగులోత్, వీరు నాయక్ వీరి ఆధ్వర్యంలో అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోని ఎస్ కే టి టీం సభ్యులు పాల్గొన్నారు.


## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై పిల్లల రాజు



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 16:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లిలో స్థానిక అంబెడ్కర్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు, బైక్ యజమానులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తు తగు జాగ్రత్తలు, సూచనలు ఇస్తున్న స్థానిక ఎస్సై పిల్లల రాజు,ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవర్ తొడుక్కునే చొక్కాను ధరించాలని, ఆటో కు ఉండవలసిన ఇన్సూరెన్స్, బండి పేపర్లను, ఫిట్నెస్ కలిగి ఉండాలని అన్నారు.బైకు తోలేవారు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని సూచించారు.నిదానమే ప్రధానం అనిఅతివేగంగావెళ్లిప్రణాలమీదికి తెచ్చుకోకూడదు అని అన్నారు.

## నర్సంపేట పట్టణంలో సర్వే నెంబరు 111 అక్రమణ

**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి16:** నర్సంపేట పట్టణంలోని బత్తిని రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు.రెవిన్యూ ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ ల కి వినతి పత్రాన్ని అందించారు. దీనిలో భాగంగా నర్సంపేటలోని ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబరు 111 గల దాదాపు మూడు ఎకరాల ఖాళీ స్థలం మైనటువంటి ప్రభుత్వ భూమిని మరియు నాలుగు ఎకరాల స్థలాన్ని దోమ్మటి సత్యం అనే వ్యక్తి ఆక్రమించి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నాడని అది పూర్తిగా ప్రభుత్వ భూమి అని దానిని కాపాడి పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది అనంతరం బత్తిని రాజేందర్ మాట్లాడుతూ..మల్లంపల్లి రోడ్డు లో గల అక్రమ నిర్మాణం అయినటు వంటి సత్యం ఫంక్షన్ హాల్, ఖానాపురం రోడ్డులో గల అనుమతి లేకుండా మరో ఫంక్షన్ హాల్ స్థలాలు అక్రమంలో భాగంగా నే నిర్మితమైనవని వాటిపై సర్వేలను నిర్వహించి సదరు వ్యక్తి పైన చర్యలు తీసుకొని ప్రభుత్వం ద్వారా వాటిని నిరుపేద ప్రజలకు అందిం చాలని నర్సంపేట ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందించి తెలియజేయడం జరిగింది.





## ఝాన్సీ రెడ్డినీ కలిసిన తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ

- ప్రజలే తన కుటుంబంగా... • కార్యకర్తలే తన ఊపిరిగా... • ప్రజాసేవలో ముందుకెళ్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి16:** ప్రజలే తన కుటుంబంగా,కార్యకర్తలే తన ఊపిరిగా భావిస్తూ ప్రజాసేవలో ముందుకెళ్తున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నీ తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో



తొర్రూర్ ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ ఈనెల 13వ తేదీన తమిళనాడులోనీ తిరువన్నమలై అరుణాచలేశ్వర స్వామిని పౌర్ణమి సందర్భంగా గుడి చుట్టూ 14కిలోమీటర్లు కాలినడకన గిరిప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకొని అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేరు మీద అర్చన పూజా నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని క్యాంప్ కార్యాలయంలో అందించడం జరిగింది.ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... తన కోసం 14 కిలోమీటర్లు కాలినడకన గిరిప్రదక్షిణ చేసిన తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ నీ అభినందించారు.ప్రజాసేవే ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలకుర్తి నియోజవర్గ ప్రజల ప్రగతి అభివృద్ధి కోసం ముందుకెళ్తానట్లు ఆమె తెలిపారు.

# నర్సింహులపేటలోనీ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 16:** దంతాలపల్లి, నరసింహులపేట, చిన్న గూడూరు మండలల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లాలోని దంతాలపల్లి, నరసింహులపేట, చిన్న గూడూరు మండలల్లో విస్తృతంగా పర్యటించారు, మండలంలోని ముంగి మడుగు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు చేకూరాలని లక్ష్యంతో ముంగి మడుగు గ్రామంలో జిల్లా కలెక్టర్ పలు రికార్డులు పరిశీలించారు అనంతరందంతాలపల్లి మండలం లోని ఆగ పేట, గున్నపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు క్యాంప్ లు నిర్వ హించాలన్నారు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు, జనవరి 26,నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం



కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందిం చేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబం ధిత



అధికారులకు కలెక్టర్ సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ నాగరాజు. ఎంపీడీవో కే మాధవి. ఎంపీఓ కిన్నెర యాకయ్య. దంతాలపల్లి డాక్టర్ చైతన్య. గ్రామపంచాయతీ కార్య దర్శులు వెంకటేశ్వర్లు. శివకుమార్. సంబంధిత అధికారులు ఉన్నారు.

## ప్రగతి పొదుపు, సంఘాల ఏర్పాటు గురించి ట్రైనింగ్

- ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్



**తొలి అక్షరం/నర్సింహులు పేట జనవరి 16:** నర్సింహులు పేట చిన్నగూడురు, మండలాల విలేజ్ కోఆర్డినేటర్స్ కు, తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న ప్రగతి పొదుపు, సంఘాల, ఏర్పాటు గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది,, ప్రతి విలేజ్ కో ఆర్డినేటర్,, గ్రామం లో 30, గ్రూపులు ఏర్పాటు చేయాలని చిన్న సంఘాల లీడర్ల నుండి గ్రామ సంఘాల లీడర్లను ఎంపిక చేసి మండల కమిటీ ఏర్పాటు చేయాలని మండల కమిటీ, సొసైటీగా ఏర్పాటు చేసుకొని బ్యాంకు ఖాతా తీయాలని అందులో ప్రతి గ్రామం నుండి వసూలు అయిన డబ్బులను ఖాతాలో జమ చేయాలని ,ప్రతి మహిళ ప్రతి రైతు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు, వృద్ధుల సర్వే చేసి వారితో పొదుపు కట్టియాలని వారి యొక్క అవసరాల మేరకు ఆరోగ్యపర మైన సమస్యల కు, హెల్త్ క్యాంపులో నిర్వహిస్తూ అదేవిధంగా ప్రతి పొదుపు చేసుకున్న సభ్యుల కు ఇన్స్యూరెన్స్, హెల్త్ కార్డులు,ఆయూశ్మాన్ భారత్ కార్డులు, లేబర్ కార్డు లు చేయించాలని చెప్పడం జరిగింది , కార్యక్రమంలో ప్రగతి సేవాసమితి, చిన్న గూడూరు మండల కో ఆర్డినేటర్స్, భర్పటి,,రాద ,మరియు నరసింహుల పేట, హెచ్చ్, రాజేష్ కుమార్ రెండు మండలాల విలేజ్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక బోర్ మోటార్ యొక్క స్టార్టర్ చోరీ



**తొలిఅక్షరం/చెన్నారావుపేట, జనవరి 16:** మండలం,కోనాపురం గ్రామంలో నర్సరీకి నీటి సరఫరా చేసే స్మశాన వాటిక బోర్ మోటార్ సంబంధించి స్టార్టర్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు.వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం నర్సరీలోని మొక్కలకు నీరు పోయడానికి వెళ్లిన గ్రామపంచాయతీ సిబ్బంది బోర్ మోటార్ ఆన్ చేయడానికి స్టార్టర్ వద్దకు వెళ్లేసరికి స్టార్టర్ మోటర్ చోరీకి గురైందని తెలిపారు. ఈ ఘటనపై కోనాపురం గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి వికాస్ గురువారం స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి,మళ్లీ గ్రామంలో ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని కోరారు అదేవిధంగా చోరీకి గురైనటువంటి మోటార్ యొక్క స్టాటర్ ని గుర్తించి తగ్గిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## నిరుద్యోగులకు శాపంగా.. మారనున్న రిటైర్మెంట్ పెంపు..!!

- ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి..
- ఎవరికి లాభం? ఎవరికి నష్టం ?
- టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్..



**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 16:** ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు పెంపు నిరుద్యోగులకు శాపంగా మారన్నదని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల రిటైన్మెంట్ వయస్సు పెంచాలని ఆలోచనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు బెన్ఫిట్స్ చెల్లించలేకనే పదవీ విరమణ వయసు పెంపు సరియైన నిర్ణయముకాదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచాలనే నిర్ణయం ఎంతో మంది నిరుద్యోగులకు నష్టదాయకమని, వారు సంవత్సరాల తరబడి ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో రిటైర్మెంట్ వయస్సు తెంపుతో ఎవరికి లాభం? ఎవరికి నష్టం ఒకసారి ప్రభుత్వం పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్యఅనిఅన్నారు. ఇట్టి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుత జీవన ప్రమాణ రేటు మేరకు ప్రస్తుతమున్న రిటైర్మెంట్ వయసు 61 సంవత్సరాలు సరిపోతుందన్నారు. కేవలం పదవీ విరమణ ఉద్యోగులకుచెల్లించవలసిన గ్రాట్యూటీ,కమ్యూటేషన్, లీవ్ ఎన్కాష్మెంట్, జడ్పి జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించ లేకనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. మార్చి 2024 నుండి రిటైర్ అయినటువంటి ఏ ఉద్యోగికి, ఉపాధ్యాయునికి ఇట్టి చెల్లింపులు చెల్లించకపోవడం దురదృష్టకరమని అది వారి పాలిట శాపంగా మారి మనోధైర్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు. వారికి అనేక ఆరోగ్య సమస్యలను తెస్తుందని అన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అశాస్త్రీయమైన పదవీ విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఆలోచించి, రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచాయి...!!

- ఇందిరమ్మ అంటేనే ఒక ధైర్యం, కాంగ్రెస్ అంటేనే ఒక భరోసా..
- ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్..







**తొలిఅక్షరం/నెల్లికుదురు జనవరి 16:** ఇందిరాగాంధీ ప్రధానమంత్రి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని లాంచనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ ఇల్లు ఇట్టి ఇల్లుకు ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం ముగ్గు పోయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలోఇచ్చినహామీలోభాగంగా నిరుపేదల పక్క ఇల్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ కట్టిస్తూ బీసీల అందరికీ 5 లక్షలు ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మీ మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆశయంతో ముందుకువెళు న్నారాన్నారఎవరు అధైర్య పడొద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహాలకువెళ్లకుండా ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వవద్దని ఎవరైనా డబ్బుల అడిగిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 83284 73007కి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దశలవారీకా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని ఎమ్మెల్యేఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీడీవో ఎం పి ఓ పద్మ.జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ , బ్లాక్ కాంగ్రెఎస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి. పిల్లల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్ జిల్లా నాయకులు మద్ది వెంకన్న ఆకుల కొమురెల్లి యాదవ్. నేలకుర్తి వెంకటరెడ్డి పెరుమాండ్ల మల్లేష్ మండల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు,అధికారులు కార్యకర్తలు ,పాల్గొన్నారు.

# కోటక్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌చే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 16:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ లోని ఉల్లే రావు రేణుక ప్రభాకర్ ల కుమారుడు కొటక్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ కొల్లేరు ప్రణీత్ జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వారి ఇంటి ఆవరణలో తన చేతుల మీదుగా జామ పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటడం కాదు వాటికి నీళ్లు పోసి పెంచడం వల్ల మానవాళి పశు పక్షజాతులకు ఆక్సిజన్ ఆహారం అందిస్తాయన్నారు. వీరి కుటుంబం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు నిండు నూరేళ్లు కలిగి పిల్ల పాపలతో కళకళలాడుతూ ఉండాలని భగవంతుని వేడుకుని ప్రణీత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# దేవాలయాల హుండీ తాళాలు పగలకొట్టి నేరాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

- అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు
- మొదట రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు చేయడం అతని అలవాటు




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి16:** నమోదైన కేసు వివరాలు ..క్రైమ్ నెంబర్: 39/2025, సెక్షన్లు 331(4), 305 r/w 62 భారతీయ నాగరిక్ సురక్ష, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ , సైబరాబాద్ **నిందితుని వివరములు** కొని రెడ్డి వంశీ లేట్ సత్తయ్య, వయస్సు: 23 సం,లు, వృత్తి: డ్రైవరు, కులం: యెరుకల, రంగాపూర్ గ్రామం, నందిగామ మండలము, రంగా రెడ్డి జిల్లా.నిందితుని వద్ద నుండి స్వాదీనపర్చుకున్న వస్తువులు**షైన్ బైక్ నెం. TS-07-HF-7708.. కేసు యొక్క ముఖ్య విషయాలు...**ఫిర్యాది దారు విటల్ రావు, కోట మైసమ్మ గుడి పూజారి ఇదే నెల 14వ తేదీ నాడు సాయంత్రం 6 గంటల సమయం లో కోటమైసమ్మ గుడి యొక్క తాళము వేసి ఇంటికి వెళ్లిపోయినాడు మరల 15వ తేదీ నాడు గుడి లో పూజ చేయడానికి తలపులు తీసి చూడగా గుడి ఆవరణ లో ఉన్న హుండి మరియు గర్భ గుడి లో ఉన్న హుండీ తాళాలు డామేజ్ అయి ఉన్నాయని ఫిర్యాది దారుడు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంలో పట్టణ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో బాగంగా ఇదే నెల 15వ తేదీ నాడు ఇట్టి కేసును సిసిఎస్ శంషాబాద్ మరియు షాద్ నగర్ పోలీసులు సాంకేతిక సాక్షాధారం ఆధారంగా కేసును ఛేదించి నిందితుడు అయిన కొనిరెడ్డి వంశీ ను అరెస్టు చేసి విచారించగా నిందితుడు పైన చేసిన నేరమును ఒప్పుకున్నాడు. నిందితుడు ఇంతకు ముందు చాలా చోట్ల దొంగతనముల కేసులలో మరియు పిడి యాక్ట్ లో జైల్ కి కూడా వెళ్ళి వచ్చినాడు. **నిందితునిపై నమోదైన కేసుల వివరాలు...** నిందితుడు కొని రెడ్డి వంశీ పై ఇప్పటివరకి 24 కేసులు వివిద పోలీసు స్టేషన్ లో నమోదు అయినవని పోలీసులు తెలిపారు. నందిగామ, కొత్తూర్, కడ్తాల్, తలకొండపల్లి, శంషాబాద్, మహేశ్వరం, షాబాద్, కల్వకుర్తి, వెల్దండ, మూసాపేట్, జడ్చెర్ల పోలీసుస్టేషన్ లలో కేసులు నమోదు అయ్యాయి. అందులో దేవాలయాలలో దొంగతనం, బైక్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హౌస్ బ్రేకింగ్, దోపిడీ వంటి నేరాలు చేశాడు.**నేరం చేసే విధానం...** ఇట్టి నేరానికి పాల్పడిన నేరస్థుడు ముందుగా తాళం వేసిన ఇల్లు మరియు దేవాలయాలను రేక్కీ చేసి రాత్రి సమయంలో తాళం వేసిన ఇళ్లను లేదా దేవాలయాలను తాళం పగలగొట్టి చోరీలకు పాల్పడతాడు.**కేసును చేదించిన పోలీసుల వివరాలు...** కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్ ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల అనుసారం సైబరాబాద్ క్రైమ్ డిసిపి నర్సింహా ఐపీఎస్, రాజేశ్ డీసీపీ శంషాబాద్ జోన్, శ్రీ రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ, క్రైమ్ ఏసీపీ శశాంక్ రెడ్డి, సీసీఎస్ శంషాబాద్ ఇన్స్పెక్టర్ పవన్, సబ్-ఇన్స్పెక్టర్ అవినాష్ వారి స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీపీ ఎన్. సిహెచ్ రంగా స్వామి పర్యవేక్షణలో, షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, క్రైం డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ శరత్ కుమార్ మరియు క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్ర పోషించినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది.

# జహంగీర్ పీర్ దర్గాలో సందల్ కార్యక్రమం

- సందల్ కార్యక్రమ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి
- ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ




**తొలి అక్షరం/కొత్తూరు, జనవరి16:** రంగారెడ్డి జిల్లా,కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామ పరిధిలో గల జహంగీర్ పీర్ దర్గాలో మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు సందల్ (గంధం) కార్యక్రమం నిర్వహించారు. దర్గాలో నిర్వహించిన సందల్ (గంధం) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, కొత్తూరు శ్యాంసుందర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందల్ (గంధం) కార్యక్రమంలో పాల్గొన్న వారు నియోజకవర్గ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# షాద్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కలశాలను పరిశీలించినా ప్రొఫెసర్ హరగోపాల్..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించినా ప్రొఫెసర్ హరగోపాల్ పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి
- కళాశాల నిర్మాణం పై హర్షం వ్యక్తం చేసినా ప్రొఫెసర్ హరగోపాల్





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి16:** పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఇంత పెద్ద ఎత్తున కలశాల నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ పరిణామం అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఇంత పెద్ద ఎత్తున నిర్మించ తలపెట్టిన కార్యక్రమం నిరు పెద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ చాలా మంచి కార్యక్రమం తీసుకున్నారని ఇలాంటి కలశాలలు నిర్మించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించినా వారిమి అవుతమని అన్నారు ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవ చారి కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..

- మైనర్లు వాహనం నడిపితే చర్యలు తప్పవు: ఎస్ఐ మాలోత్ సురేష్..




**తొలి అక్షరం/నర్సింహుల పేట జనవరి 16:** నర్సింహులపేట మండల కేంద్రంలో విస్తృతంగా వాహన తనిఖీలు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సురేష్ పేర్కొన్నారు. గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చౌరస్తాలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ తదితరులున్నారు.

# సిపిఎం పార్టీ ఆద్వర్యంలో మహిళాకు ముగ్గుల పోటీలు..

- విజేతలకు బహుమతులు




**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 16:**మహబూబాబాద్ సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆద్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగను పుర స్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు సిపిఎం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి బాణోతూ సీతారాం చేతుల మీదుగా మహిళలకు పట్టుచీరలు అందజేశారు. సిపిఎం పార్టీ నాయకులు ముంజంపల్లి పూర్ణచంధర్ మహిళలు పాల్గొన్నారు.



# ధన కోట మైసమ్మ గుడి నిర్మాణానికి విరాళం

- షాద్ నగర్ కలం నిఘా రిపోర్టర్ జంగిలి సురేందర్



**తొలి అక్షరం/నందిగామ, జనవరి16:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ధన కోట మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి బుధవారం నడు గ్రామానికి సంబంధించిన జంగిలి కిష్టయ్య కుమారుడు జంగిలి సురేందర్ ( షాద్ నగర్ కలం నిఘా రిపోర్టర్) దంపతులు తమ వంతు సహాయంగా రూ 5116 /- ఐదు వేల నుట పదహారు రూపాయలు బుదవారం నడు అందజేసారు. వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు, శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది – అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు.

# విశ్వబ్రాహ్మణ సమస్యలపై పోరాటం

- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**తొలి అక్షరం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. అన్ని జాతుల అభివృద్ధికి పాటుపడే విశ్వబ్రాహ్మణులు మాత్రం సమస్యల ఊబిలో కూర్కపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విశ్వకర్మ మనమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కుందారం గణేష్ హాజరై విశ్వబ్రాహ్మణ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కృష్ణమా చారిని ఘనంగా సత్కరించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ మనిషి తన ముఖ్యమైన రోజులను గుర్తు పెట్టుకొని ఇతరులకు ఉపయోగపడే విధంగా లైబ్రరీ బుక్స్, స్టేషనరీ, పలు సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. కృష్ణమాచారి కమ్మరి వడ్రంగుల సమస్యలపై పోరాటం చేయడం జాతికి గర్వకారణమన్నారు. మన సమస్యల పరిష్కారం కోసం విశ్వబ్రాహ్మణులు అంతా కలిసి కట్టుగా ముందుకు వచ్చి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శ్రీరాములు, నాగారం భాస్కరా చారి, గ్రంధాల శ్రీనివాస్ చారి, సుంకోరి రమేష్ చారి, మేడం శంకరా చారి, పుల్లూరు అశోక్ చారి, తంగేన పల్లి నరసింహ చారి, రావు లపల్లి సతీష్, ఎల్లంకి రేణుక, మాధవి, వర్షిత, వంగర శ్రీనివాస్, బ్రహ్మచారి, కన్నెగంటి అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నా...

• బోర్డుకు తెలియజేసిన రోహిత్ శర్మ




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండియాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేకపోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి. విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యులను ఎక్కువ రోజులు అనుమతించకూడదని, యో యో టెస్ట్‌ను మళ్లీ నిర్వహించాలని గంభీర్.. బీసీసీఐని కోరినట్లు.. అందుకు బోర్డు అంగీకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు రోహిత్ శర్మ.. ఫ్యూచర్ కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐకి సూచించినట్లు సమాచారం. తన వల్లే జట్టుకు సమస్యలు ఏర్పడితే.. తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని కూడా రోహిత్ బోర్డుకు తెలియజేసినట్లు ప్రచారం జరుగుతోంది. అలా కాకుండా మరో కెప్టెన్‌ను సిద్ధం చేసే వరకు కూడా జట్టులో కొనసాగేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రోహిత్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం సీనియర్ ఆటగాళ్ల భవితవ్యంపై క్లారిటీ రానుంది. ఈ టోర్నీ మెరుగ్గా రాణిస్తే సీనియర్ ఆటగాళ్లు జట్టులో కొనసాగు తారు. అలా కాకుండా పేలవ ప్రదర్శన కనబరిస్తే మాత్రం బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది.



# మీరా సంగీత మండలి ఆవిర్భవ వేడుకలకు ఆహ్వానం

• మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి16:** ఈ నెల 19న సామ జగన్ మోహన్ రెడ్డి హాల్, బాలసముద్రంలో జరిగే మీరా సంగీత మండలి ఆవిర్భవ వేడుకలకు ఇదే ఆహ్వానంగా భావించి హాజరై ఆస్వాదించాలని మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మీరా సంగీత మండలి తన తెలుగు దశాబ్దాల సుదీర్ఘ పయనంలో ఎన్నో గొప్ప కార్యక్రమాలను నిర్వహించి,ఎందరో సరస్వతి పుత్రులైన దేశ,అంతర్జాతీయ కళాకారులను వరంగల్ ప్రజలకు పరిచయం చేసింది అని అన్నారు. శాస్త్రీయ,హిందుస్తానీ,నృత్య,వాద్య సంగీత కాళాకారును ప్రోత్సహించి,గొప్ప కాళాకారులుగా తీర్చిదిద్దడములో సమర్థవంతమైన పాత్ర పోషిస్తూ కొనసాగిస్తున్నది అని పేర్కొన్నారు.ఈ గొప్పతనమంతా ఎదిగిన కాళాకారుల సంగీత సాహిత్యాల పట్ల గౌరవ భావము,నేర్చుకోవాలన్న తపన,ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు.ఎంతో సాధనతో ముందుకు సాగి వారి భవిష్యత్ ను పణంగా పెట్టి కళాకారులైయారనీ గుర్తు చేశారు.వారికి భగవంతుని ఆశీస్సులు లభించాయి అని అన్నారు.ఈ నలభై సంవత్సరాలు కార్యక్రమాలు ఏ ఆటంకం లేకుండా క్రమంగా ఒక శాశ్వత స్థావరం లేకుండా కార్యక్రమాలు జరుపుకుంటూ వస్తున్నాము అని అన్నారు.కాలమాన పరిస్థితుల దృష్ట్యా సమయానికి తగిన వేదిక దొరకక పోవడం దొరికిన సంస్థ ఆర్థికంగా భరించలేకపోవడం లాంటి పరిస్థితులు మీరా కు ఒక సముచిత శాశ్వీత ప్రాంగణం ఉండాలని ఆశిస్తున్నది అని పేర్కొన్నారు.దాతలను, శ్రేయోభిలాషులు,కాళాభిమానులను,ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నది అని అన్నారు.ప్రజలందరికి, కాళాకారులకు,అభిమానులకు తమ మీరా కోరిక మేరకు మీ అమూల్యమైన సమయాన్ని కేటాయించి తప్పకుండా హాజరై ఆనందించాలని ఆనందిస్తారని ఆశిస్తున్నట్లు గుమ్మడి జనార్దన్ (సెక్రటరీ), నాగనారాయణ(కోశాధికారి),కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# టెస్టు జట్టుకు కెప్టెన్‌గా పంత్‌ను నియమించే అవకాశం




భారత క్రికెట్‌లో కెప్టెన్సీ అంశం గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. రోహిత్ శర్మ తర్వాత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే దానిపై చర్చ సాగుతోంది. చాలా మంది నిపుణులు ఈ బాధ్యత కోసం స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ పేరును కూడా సూచిస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే నెలల్లో మాత్రమే తెలుస్తుంది. కానీ, అంతకుముందే పంత్ ఇప్పటికే జట్టు కమాండ్‌ను పొందాడు. ఇది టీమ్ ఇండియా కాదు. ఢిల్లీ క్రికెట్ జట్టు కమాండ్. అవును, స్టార్ వికెట్ కీపర్ రంజీ ట్రోఫీ తదుపరి మ్యాచ్‌కి ఢిల్లీ క్రికెట్ జట్టు కెప్టెన్సీని పొందాడు. ఈ మ్యాచ్‌కు ఢిల్లీ జట్టును జనవరి 17 శుక్రవారం ప్రకటించనున్నారు. రంజీ ట్రోఫీ గ్రూప్ దశ జనవరి 23 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో టీమ్ ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లు కూడా ఆడబోతున్నారు. ఢిల్లీ వైపు నుంచి పంత్ ఇప్పటికే తన లభ్యత గురించి అసోసియేషన్ అధ్యక్షుడికి తెలియజేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జట్టుకు సారథి కూడా చేస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీ తన తదుపరి మ్యాచ్‌ని సౌరాష్ట్రతో ఆడాల్సి ఉంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, జనవరి 17, శుక్రవారం, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఈ మ్యాచ్ కోసం జట్టును ప్రకటిస్తుంది. నివేదికలో, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారిని ఉటంకిస్తూ, ఈ సమావేశంలోనే పంత్ పేరు ఆమోదించబడుతుందని చెబుతున్నారు. ఈ సమయంలో, 38 మంది ఆటగాళ్లతో కూడిన జట్టులో ఈ మ్యాచ్ కోసం జట్టును ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఈ జట్టును తదుపరి మ్యాచ్‌కు మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఆ తర్వాత కూడా ఢిల్లీ గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, అందులో పంత్ ఆడే అవకాశం లేదు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే, ఇప్పటి వరకు స్టార్ బ్యాట్స్‌మెన్ నుంచి డీడీసీఏ ఎలాంటి అప్‌డేట్‌ను అందుకోలేదు. పంత్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వస్తాడా లేదా అన్నది అందరి దృష్టి కోహ్లీపైనే ఉంది. అలాగే, ఇటీవల రోహిత్ శర్మ ముంబై రంజీ జట్టుతో ప్రాక్టీస్ చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్‌లో పాల్గొనవచ్చని సూచించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టులో భాగమైన కోహ్లీలాగే యశస్వి జైస్వాల్ (ముంబై), శుభ్‌మన్ గిల్ (పంజాబ్) తమ తమ జట్లతో ఆడేందుకు అంగీకరించారు.

# 70 ఏండ్ల వయసులో రామానుజమ్మ సత్తా.. ప్రపంచ అథ్లెటిక్స్‌లో కాంస్యం

జిల్లా కేంద్రానికి చెందిన టమాటం రామానుజమ్మ 70 ఏండ్ల వయసులోనూ సత్తా చాటారు. ప్రపంచ అథ్లెటిక్ పోటీల్లో కాంస్య పతకం సాధించారు.కర్నాటకలోని మంగళూరులో ఈనెల 11 నుంచి 13 దాకా జరిగిన ఒకటవ సౌత్ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీలలో భాగంగా.. రామానుజన్మ 800 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్యం గెలిచారు.




# పీఆర్ ఏజెన్సీలను బ్యాన్ చేయాలి.. బీసీసీఐకి హర్షా భోగ్లే రిక్వెస్ట్..!



వరుస ఓటములు భారత క్రికెటర్లకు ఇబ్బందికరంగా మారాయి. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లోనూ ఓటమిపాలైంది. అంతకు ముందు శ్రీలంకలో వన్డే సిరీస్‌లోనూ ఓటడిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆటగాళ్లపై బీసీసీఐ ఆగ్రహంగా ఉన్నది. ఈ క్రమంలో కొత్తగా కఠిన నియమాలను ఆంక్షలను అమలులోకి తీసువచ్చే అవకాశం ఉన్నది. విదేశీ పర్యటనలో ఆటగాళ్లు కుటుంబాలతో ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, తమ కుటుంబాలతో గడిపే సమయాన్ని బీసీసీఐ పరిమితం చేయనున్నది.కుటుంబీకులు 45 రోజుల పర్యటనలో 14 రోజుల కంటే ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఇవ్వబోవడం లేదని తెలుస్తున్నది. అలాగే, టోర్నీ అంతకంటే తక్కువగా ఉంటే.. వారానికే అనుమతి ఉంటుంది. అదే సమయంలో టీమ్ ప్రయాణ సమయంలో రూల్స్‌ను తీసుకువచ్చింది.

# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సిద్ధంగా ఉన్నా

• ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్

ఆస్ట్రేలియా టూర్‌లో ఘోర పరాజయం తర్వాత టీమిండియాలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత కోచింగ్ సెటప్‌పై బీసీసీఐ సంతోషంగా లేదనే వార్తలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు, టీమ్ ఇండియాకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు కూడా ఉన్నారు. వీరి పనితో బీసీసీఐ సంతృప్తి చెందలేదు. అందుకే ఇప్పుడు బ్యాటింగ్ కోచ్ కోసం వెతుకుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బ్యాటింగ్ కోచ్ బాధ్యత ఎవరు తీసుకుంటారనేది ప్రశ్నగా మారింది. అయితే, ఈ పాత్రను పోషించేందుకు ఇంగ్లండ్ మాజీ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా తాను అందుబాటులో ఉన్నానని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ తెలిపాడు. కెవిన్ పీటర్సన్ తన సంచలన ప్రకటనలకు ప్రసిద్ధి చెందాడు. %శ% లో చాలా చురుకుగా ఉంటాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌ని నియమించుకోబోతోందని సోషల్ మీడియాలో వార్తలు వ్యాపించాయి. ఈ మాజీ బ్యాట్స్‌మెన్ తాను అందుబాటులో ఉన్నానంటూ రాసుకొచ్చాడు. పీటర్సన్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కెవిన్ పీటర్సన్ దక్షిణాఫ్రికాలో జన్మించాడు. అయితే, అతను ఇంగ్లాండ్ తరపున 104 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 47 కంటే ఎక్కువ సగటుతో 8181 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 23 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఇది కాకుండా, పీటర్సన్ ఇంగ్లాండ్ తరపున 136 %వాణ×% మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 40 కంటే ఎక్కువ సగటుతో 4440 పరుగులు చేశాడు. పీటర్సన్ అంతర్జాతీయ వన్డేల్లో 9 సెంచరీలు సాధించాడు. పీటర్సన్ 37.93 సగటుతో 1176 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 141 కంటే ఎక్కువ. పీటర్సన్



మూడు ఫార్మాట్లలో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ అని స్పష్టంగా చెప్పవచ్చు. ఇది కాకుండా, పీటర్సన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 49.76 సగటుతో 16522 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఏలో అతని పేరు మీద 15 సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పీటర్సన్ అత్యుత్తమ స్కోరు 355 పరుగులు. కెవిన్ పీటర్సన్ గొప్పదనం ఏమిటంటే, అతను పేస్, స్పిన్ బౌలర్లకు వ్యతిరేకంగా చాలా విజయవంతమయ్యాడు. స్పిన్నర్లను ఆడే టెక్నిక్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా నేర్పించాడు. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత, ఇంగ్లండ్ టూర్‌లో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఇందులో పీటర్సన్ కీలక పాత్ర పోషించగలడు. ఇంగ్లండ్‌లో చాలా కాలం గడిపిన అతను అక్కడి వాతావరణం, పిచ్ స్వభావం, బౌలర్ల మైండ్‌సెట్‌ని అర్థం చేసుకున్నాడు. సహజంగానే, విరాట్ కోహ్లీ వంటి బ్యాట్స్‌మెన్‌లకు పీటర్సన్ సహాయం చేయగలడు.




# 'బ్రహ్మ ఆనందం' టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

# సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు



## దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్ తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.




# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

హైదరాబాద్: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారు జామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలి యని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనా కపూర్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. 'నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.



# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.



# అజిత్ 'పట్టుదల' ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్- త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.




# అందుకే సినిమాలు ఎక్కువగా చేయడం లేదు : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్వకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.